
मन की बात 100
MANN KI BAAT 100

# మన్ కీ బాత్

వాల్.3



# MANN KI BAAT
## VOL.3

**Script Writers**
Sarda Mohan and Shashi Mukherjee

**Illustrations and Cover Art**
Dilip Kadam

**Assistant Artist**
Ravindra Mokate

**Production**
Amar Chitra Katha

**Layout Artist**
Tarangini Mukherjee

**Published by**
Amar Chitra Katha Pvt. Ltd

**Telugu**

ISBN - 978-81-19242-90-0


Amar Chitra Katha Pvt. Ltd, June 2023

© Ministry of Culture, Govt of India, June 2023
All rights reserved. This book is sold subject to the condition that the publication may not be reproduced, stored in a retrieval system (including but not limited to computers, disks, external drives, electronic or digital devices, e-readers, websites), or transmitted in any form or by any means (including but not limited to cyclostyling, photocopying, docutech or other reprographic reproductions, mechanical, recording, electronic, digital versions) without the prior written permission of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition being imposed on the subsequent purchaser.

You can now get ACK stories as part of your classroom with **ACK Learn**, a unique learning platform that brings these stories to your school with a range of workshops. Find out more at **www.acklearn.com** or write to us at **acklearn@ack-media.com**.

మన దేశం పురాతన విజ్ఞానం మరియు జ్ఞానంతో నిండి ఉంది, ఆధునికీకరణ వైపు పరుగెత్తటంలో చాలా వరకు దాన్ని మర్చిపోయారు.

ముందుకు వెళ్లడం మంచిదే కానీ మన పూర్వీకులు మనకు వారసత్వంగా కొనసాగించిన వివిధ గొప్ప విషయాలను వెనక్కి తిరిగి చూసుకోవడం మరియు అభినందించడం కూడా అంతే ముఖ్యం.



చెట్ల నుండి కాకుండా షుగు షెంగ్ అనే పొద బెరడు నుండి పేపర్ తయారు చేసే 1,000 సంవత్సరాల పురాతన కళను పునరుద్ధరించడానికి మాలింగ్ గొంబును ప్రేరేపించింది అదే.

మా మన్ కీ బాత్ కామిక్ సిరీస్ యొక్క మూడవ సంపుటిలో, మొన్పా తెగకు చెందిన వారు తయారు చేసిన ప్లానెట్ ఫ్రెండ్లీ పేపర్‌కు కొత్త జీవితాన్ని అందించిన అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ఈ అద్భుతమైన వ్యక్తి గురించి మీరు తెలుసుకుంటారు.

వాటర్ అంబులెన్స్ గురించి మీరు ఎప్పుడైనా విన్నారా? కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లోని అందమైన దాల్ సరస్సుపై వాటర్ అంబులెన్స్ సేవను,అది కూడా, COVID-19 లాక్‌డౌన్ సమయంలో నడిపిన తారిఖ్ అహ్మద్ పట్లూ కథను చదవండి.


బయటకు వెళ్లి మీ కంఫర్ట్ జోన్‌లో లేని పనిని చేయడం అంత సులభం కాదు. కష్టాలను ఎదుర్కోవడానికి ధైర్యం, ధృడ సంకల్పం మరియు సంసిద్ధత అవసరం. కానీ మీరు ఒకసారి కొత్తగా ఆలోచించి, మీ హృదయం ఏమి చేయమని చెపుతుందో అది చేయడంలో మీరు చాలా సంతృప్తిని పొందుతారు.

నా స్నేహం మరియు నా ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉంటాయి


# కంటెంట్‌లు


| | | |
|---|---|---|
| 1 | మలింగ్ గోంబు | 3 |
| 2 | ఉర్గైన్ ఫంట్సోగ్ | 6 |
| 3 | శ్రీనివాస్ పడకండ్ల | 9 |
| 4 | భాగ్యశ్రీ సాహు | 12 |
| 5 | రామ్ లోటన్ కుశ్వాహ్ | 14 |
| 6 | తారిఖ్ అహ్మద్ పట్లూ | 17 |
| 7 | సంజయ్ కచ్చప్ | 19 |
| 8 | హరిశ్చంద్ర సింగ్ | 22 |
| 9 | సచ్చిదానంద్ భారతి | 24 |
| 10 | సికారి టిస్సో | 27 |
| 11 | పీ. ఎమ్. మురుగేషన్ | 30 |


# మలింగ్ గోంబు




*commonly known as papier mache - a mix of paper pulp and glue




చెక్క బూడిదతో కలిపిన నీళ్లు



నేను ఒక ఫోరమ్‌నితయారు చేస్తున్నాను, ఇందులో మీ యువకులు చేరాలని కోరుకుంటున్నాను.
దేనికోసం అది?
మనం మన తెగల, సంప్రదాయాలు ఇంకా మేలు కోసం పని చేస్తాం.
మాలింగ్ 'యూత్ యాక్షన్ ఫర్ ట్రైబల్ వెల్ఫేర్'ని రూపొందించారు, ఇందులో చాలా మంది ఒకే విధమైన ఆలోచనలు ఉన్నవారు చేరారు.
మన్ కీ బాత్‌లో మాలింగ్ చేసిన కృషిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.
మోన్పాలు ఈ కాగితాన్ని షుగు షెంగ్ అనే మొక్క బెరడు నుండి తయారు చేస్తారు, కాబట్టి ఈ కాగితాన్ని తయారు చేయడానికి చెట్లను నరకాల్సిన అవసరం లేదు. అంతే కాకుండా దీని తయారీలో ఎలాంటి రసాయనాలు ఉపయోగించరు. ఇప్పుడు, స్థానిక సామాజిక కార్యకర్త గొంబు ఈ కళను పునరుద్ధరించడానికి మరియు తన గిరిజనులకు-ప్రజలకు ఉపాధి కల్పించడానికి ప్రయత్నించారు.
ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ ఛైర్మన్ వినయ్ కుమార్ సక్సేనా మొన్ షుగు గురించి తెలుసుకుని ఉత్సాహం చెందారు.
కాగితాన్ని ఎక్కువ పరిమాణంలో ఉత్పత్తి చేయడానికి మేము ఒక యూనిట్‌ను ఏర్పాటు చేయాలి.
అది అంత సులభం కాదు. ఇది చాలా కాలం క్రితం ప్రయత్నించబడింది కానీ భూభాగం ఇంకా అవసరమైన సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల అది అవ్వలేదు.
కానీ సక్సేనా పట్టు వదలలేదు. ఇన్ని సమస్యలు ఉన్నా కూడా, సక్సేనా తవాంగ్‌లో తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు సహకరించారు.
ఇప్పుడు సంతోషమేనా?
చాలా సంతోషంగా ఉంది, వినయ్! ఇప్పుడు మేము ఒక్కరోజులో 500 షీట్‌లు అమ్ముతున్నాము! ఈ పేపర్ మీద రాసిన దాన్ని, 5,000 సంవత్సరాల వరకు కాపాడుకోవచ్చు తెలుసా?
కొంత ప్రయత్నంతో భారతదేశంలోని దేశీయ కళలు కాపాడుకోవచ్చని మోన్ షుగు కథ మనకు తెలియజేస్తుంది.

# ఉర్‌గైస్ ఫంట్‌సౌగ్




*లడఖ్ భాష అయిన భోటీలో అమ్మా అని అర్థం
^ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్


**బోటీలో అక్క అని అర్థం





*వాతావరణ-నియంత్రిత పరిస్థితులను అనుమతించే గాజు లేదా ప్లాస్టిక్‌తో చేసిన నిర్మాణం


^ఒక సేంద్రీయ ఎరువు


**నేలను వేడి, చలి లేదా పొడి నుండి రక్షించడానికి గడ్డి మరియు ఇతర మొక్కల పదార్థాలతో కప్పడం


ఉర్గైన్ విజయానికి సంబంధించిన వార్త చాలా దూరంవ్యాపించింది.
నువ్వు 14,000 అడుగుల ఎత్తులో పుచ్చకాయ పండిస్తున్నావా! అస్సలు నమ్మబుద్ధి కావట్లేదు!
హ హ! కానీ అది మీ ముందే ఉంది.
ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కరెంట్ మైక్రోబయాలజీ అండ్ అప్లైడ్ సైన్సెస్ అతనిపై 2019లో ఒక పేపర్‌ను ప్రచురించింది.
అతని కృషిని ప్రభుత్వం ప్రభిత్వం అభినందించింది మరియు రాష్ట్ర అవార్డుతో సత్కరించింది.
ATE AWARDS
బీబీసీ మరియు నేషనల్ జియోగ్రాఫిక్ వంటి అంతర్జాతీయ సంస్థలు అతని పనిని ప్రశంసించాయి.
2016లో, ఆయన తన సోదరుడు స్టాంజిన్ డాక్యుమెంటరీ 'ది షెపర్డ్స్ ఆఫ్ ది గ్లేసియర్స్'లో కనిపించారు.
DHAR INTE FILM
ఈ చిత్రం 17 జాతీయ మరియు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకుంది.
తన కుటుంబం సహాయంతో, ఉర్గైన్ వివిధ రకాల పంటలను పండిస్తూ, పశువులను చూసుకోవడంతోపాటు హోమ్‌స్టేను కూడా నడుపుతున్నాడు.
నా కుటుంబం నా సోదరి, సెరింగ్, నా సోదరుడు, స్టాంజిన్ మరియు నా భార్య, చంబా లేకపోతే నేను లేను. నేను మీ అందరిని ప్రేమిస్తున్నాను.
నిరంతరం ఆవిష్కరణలు చేస్తూ, గొప్ప కలలు కనేవారికి అసాధ్యమైనది ఏదీ లేదని ఉర్గైన్ నిరూపించారు.

# శ్రీనివాస్ పడకండ్ల



అదిరిపోయింది! నేను ఇంకొకటి యాడ్ చేస్తాను.
దాన్ని ముట్టుకోవద్దు! అది పడిపోతుంది.
సర్, మిగిలిపోయిన చాక్ ముక్కలతో మేము ఏం చేసామో చూడండి!
ఇది చాలా బాగుంది, చరణ్. స్క్రాప్ మెటల్‌తో అద్భుతమైన శిల్పాలను రూపొందించే శ్రీనివాస్ పడకండ్ల అనే కళాకారుడు ఉన్నాడు. ఆయన కథను మీకు ఇప్పుడు చెప్తాను.
శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో పెరిగారు. తను చదువుకునే రోజుల్లో -
మళ్ళీ ఏదైనా చేస్తున్నావా?
పేపర్ ఇంకా కార్డ్‌బోర్డ్ తర్వాత, నేను ఇప్పుడు పడవను తయారు చేయడానికి మెటల్ వైర్లు ఇంకా చెక్క కర్రలను ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నాను.
కొన్నేళ్లుగా శ్రీనివాస్‌కు సృజనాత్మక కళపై ఆసక్తి పెరిగింది.
నాకు ఫైన్ ఆర్ట్స్ చదవాలని ఉంది అమ్మ.
మొత్తానికి నీకు ఏం కావాలో నీకు అర్థమయినట్టుంది!
శ్రీనివాస్ ఆంధ్రా యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ పూర్తి చేశారు.
కొన్ని సంవత్సరాలు, శ్రీనివాస్ పని చేయడానికి విస్మరించిన పదార్థాల కోసం వెతకడం కొనసాగించారు. ఒక రోజు మెకానిక్ షాపులో -
మీరు ఈ స్క్రాప్ భాగాలతో ఏం చేస్తారు?
ఏదో ఒక జంక్‌యార్డ్‌లో పడెయ్యడమే.


నేను స్కాప్ మెటల్ కొనాలనుకుంటున్నాను. నేను దాన్ని మంచి పనికి ఉపయోగిస్తాను.
కొంతకాలానికి -
ఎలా ఉంది ఇది?
అదిరిపోయింది
శ్రీనివాస్ స్కాప్ మెటల్, చెక్క మరియు రాయిని ఉపయోగించి శిల్పాలను తయారు చేయడం మొదలుపెట్టారు.
శ్రీనివాస్ బనారస్ హిందూ యూనివర్సిటీ నుండి ఫైన్ ఆర్ట్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. కొంతకాలానికి -
హే, ఆంధ్రా యూనివర్సిటీ వారు సృజనాత్మక శిల్పకళా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.
నిజానికి, నా నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇది గొప్ప అవకాశం.
శ్రీనివాస్ దేశవ్యాప్తంగా శిల్పకళా శిబిరాలు మరియు ప్రదర్శనలలో పాల్గొనడం ప్రారంభించారు.
కొన్ని సంవత్సరాల తర్వాత -
విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ శిల్పకళా శిబిరాన్ని నిర్వహించింది. నేను స్కాప్ మెటల్ నుండి శిల్పాలను తయారు చేయడానికి యువ కళాకారులకు మార్గనిర్దేశం చేయబోతున్నాను.
చాలా గొప్ప విషయం. నేను కూడా వస్తాను!
కొంతకాలానికి -
శిబిరంలో మీ అద్భుతమైన శిల్పాలను చూశాను. మీరు ఇలాంటి శిల్పాలను నగరమంతా ఏర్పాటు చేసి విజయవాడను సుందరంగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాను.
తప్పకుండా, సర్. దాన్ని గౌరవంగా భావిస్తాను.
శ్రీనివాస్‌ను సంప్రదించిన వ్యక్తి అప్పటి విజయవాడ మున్సిపల్ కమిషనర్ జి. వీరపాండియన్.





*ఆంధ్రప్రదేశ్‌లోని ఇంకో నగరం

# భాగ్యశ్రీ సాహు






* సహజ రంగులను ఉపయోగించి గుడ్డపై చేసే స్క్రోల్ పెయింటింగ్
^ఒడిశాలోని పూరి జిల్లాలో మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ


**పట్టచిత్ర కళాకారుల గ్రామం


కొన్ని నెలల తర్వాత -
నువ్వు నిజంగా వీటిని అమ్మడం గురించి ఆలోచించాలి! ఇవి చాలా అందంగా ఉన్నాయి.
నాకోసం ఒకటి కాన్వాస్‌లో వేయగలవా? నేను దానిని ఇంటికి తీసుకువెళతాను.
ఖచ్చితంగా, నేను నీ కోసం ఒకటి తయారు చేస్తాను, మరి కాన్వాస్?
భాగ్యశ్రీ తన స్నేహితులను దెంకనల్‌లోని బ్రాహ్మణి నది దగ్గరికి తీసుకెళ్లింది.
నేను ఈ రాళ్లపై పెయింట్ చేయగలను. అవి గుండ్రంగా, మృదువుగా ఇంకా సరైన పరిమాణంలో ఉన్నాయి.
గొప్ప ఆలోచన! ఇది కాన్వాస్ కంటే మెరుగ్గా ఉండవచ్చు.
భాగ్యశ్రీ పెయింటెడ్ స్టోన్స్ త్వరలోనే బాగా పాపులర్ అయ్యాయి.
వావ్, ఇవి అద్భుతంగా ఉన్నాయి! వీటిని నువ్వు గీసావ్ అంటే నమ్మలేకపోతున్నాను.
ధన్యవాదాలు! నాకు ఈ రాళ్లకు కొత్త జీవితాన్ని ఇవ్వడాన్ని ఎంజాయ్ చేస్తున్నాను.
మహమ్మారి సమయంలో, భాగ్యశ్రీ ఖాళీ సీసాలు, టిన్‌లు మరియు బల్బులను సేకరించడం మొదలుపెట్టింది. కొన్ని రోజుల తర్వాత -
అమ్మా, ఈ సీసాలను ఇంకా బల్బులను గుర్తుపట్టావా?
శభాష్! నువ్వు కళాకారిణివి మాత్రమే కాదు, పర్యావరణానికి కూడా సహాయం చేస్తున్నావ్.
భాగ్యశ్రీలాగానే మనందరమూ కళ ద్వారా మన జీవితాలకు మరియు మన చుట్టూ ఉన్న ప్రపంచానికి రంగులు జోడించవచ్చు.


# రామ్ లోటస్ కుశ్వాహ్














*Father


దీన్ని సుయి-ధాగా అంటారు.
ఇంకా అది గాయాన్ని కుట్లు వేసి నయం చేస్తుంది!
సుయి ధాగా అంటే సూది మరియు దారం అంటే రామ్ లోటన్ కొడుకు సరిగా చెప్పాడు- ఇది కత్తితో చేసిన లోతైన గాయాలను కూడా అతుక్కునేలా చేసి నయం చేయడానికి పురాతన కాలం నుండి ఉపయోగించబడుతోంది.



మీకు మూలికల గురించి అంత బాగా ఎలా తెలుసు?
నేను మీ తాత ఇంకా మా తాత నుండి ఇవన్నీ నేర్చుకున్నాను
మీకు తెలిసినవన్నీ నాకు నేర్పించాలి.
నీకు, ఇంకా నీ తమ్ముడికి నేర్పిస్తాను.



2016లో, రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డ్‌తో 40 జిల్లాల్లో పర్యటించేందుకు ఏర్పడిన 5 మంది సభ్యుల బృందంలో రామ్ లోటన్ ఒకరు.
రక్షించాల్సిన స్థానిక విత్తనాలు చాలా ఉన్నాయి.


రామ్ లోటన్ ఇంటికి తిరిగి వచ్చినప్పుడు -
జగ్గీ, విత్తనాలు ఇంకా పండ్లను ఏ విధంగా భద్రపరచచ్చో నాకు అర్థమయింది.
సరే, ఇది ఇంటికి ఇంకొంచం ఆదాయం తెస్తుందనుకుంటున్నాను!
చూసుకోవడానికి పెద్ద కుటుంబం ఉండడంతో జగ్గీకి ఇంటిని నడపడం అంత తేలిక కాదు.



మూలికలు ఇంకా కూరగాయలను సంరక్షించాలనే తపనతో, రామ్ లోటన్ విత్తనాలను సేకరించడానికి చాలా దూరం ప్రయాణించారు. హిమాలయాల నుంచి...
భాయ్, నాకు బ్రాహ్మీ వేరు ఎక్కడ దొరుకుతుంది?
...సాత్పురా మరియు వింధ్య శ్రేణులకు.
రామ్ లోటన్ తన ఎకరంన్నర భూమిలో 250 రకాల ఔషధ మొక్కలు ఇంకా దేశీ కూరగాయలను పండించారు.
ఇక్కడ హిమాలయ మొక్కలు పెరగవని చెప్పారు. కానీ చూడండి, అవి అందంగా పెరుగుతున్నాయో.
మీ చేతుల్లో మ్యాజిక్ ఉంది, రామ్ లోటన్ జీ!
రామ్ లోటన్ ఇంట్లో అనేక రకాల పొట్లకాయలు ఇంకా అరుదైన విత్తనాలను ప్రదర్శించే 'దేశీ' మ్యూజియమ్ ఉంది.
రామ్ లోటన్ జీ యొక్క ప్రయత్నం మనకు గర్వకారణంగా మరియు మన దేశీయ మొక్కల గురించి తెలుసుకునేలా చేసింది.
రామ్ లోటన్ ప్రయాణంలో జగ్గీ చాలా ముఖ్య పాత్ర పోషించారు, దాన్ని ఆయన కూడా ఒప్పుకున్నారు.
ఆయన వృద్ధాప్యంలో ఉన్నాడు, ఇంకా తన పనిని కొనసాగించడానికి తనకు సహాయం కావాలి
భూమికి కంచె వేయడానికి మరియు ఏడాది పొడవునా నీటి సరఫరా కోసం బావిని త్రవ్వడానికి నాకు సహాయం లభిస్తే, మన అమూల్యమైన విత్తనాలను కాపాడుకోవడానికి నేను ఇంకా చాలా చేయగలను.


# తారిఖ్ అహ్మద్ పట్లూ


ఈరోజు శ్రేయాస్, చరణ్, పారుల్ ఎందుకు రాలేదు?
మళ్లీ కోవిడ్ కాదని ఆశిస్తున్నాను.
నేను కూడా అలాగే అదే అనుకుంటున్నాను. ఆసుపత్రుల్లో బెడ్‌లు లేకపోవడంతో చాలా మంది ఇబ్బందులు పడ్డారు. గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.
నిజమే, కానీ ప్రజలకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన వారిని మనం మరచిపోకూడదు. కాశ్మీర్‌కు చెందిన తారిఖ్ అహ్మద్ పట్లూ లాంటివాళ్ళని.
కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లోని అందమైన సరస్సులపై, హంజీలు లేదా 'నీటి నివాసులు' అని పిలువబడే ఒక సమూహం నివసిస్తున్నారు. వాళ్ళు పడవలపై పని చేస్తూ జీవిస్తున్నారు. భూమికి చేరుకోవడానికి, వారు షికారాలు అని పిలువబడే చిన్న పడవలపై హిచ్‌హైకింగ్ లేదా 'తార్' పద్ధతిని ఉపయోగిస్తారు.
2020లో, COVID-19 మహమ్మారి ప్రపంచాన్ని తాకినప్పుడు -
ఆహ్! నాకు ఊపిరి అందట్లేదు. దయచేసి నన్ను ఆసుపత్రికి తీసుకెళ్లండి.
నేను నిన్ను తీసుకెళ్లలేను. నాకు వ్యాధి సోకడం ఇష్టం లేదు.
తారిఖ్ అహ్మద్ పట్లూ దాల్ సరస్సులో హౌస్ బోట్ యజమాని. అతనికి కోవిడ్ ఉంది, కానీ అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ఎవరూ సిద్ధంగా లేరు.
చివరగా, ఒక స్నేహితుడు అతన్ని తీసుకెళ్లాడు. ఆసుపత్రి దగ్గర -
సమయానికి ఆసుపత్రికి చేరుకోలేక నా వాళ్ళు చాలా మంది చనిపోతున్నారు
అదృష్టవశాత్తూ, తారిక్ కోలుకున్నాడు, కానీ విషయాలను సరిగ్గా సెట్ చేయాల్సిన అవసరం ఉంది.



ఢిల్లీకి చెందిన ఎన్‌జీఓ సత్య రేఖ ట్రస్ట్‌తో ఆయన మాట్లాడారు.
నా లాగా ఎవరూ బాధపడకుండా దాల్ సరస్సులో అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభించాలనుకుంటున్నాను.
చాలా గొప్ప ఆలోచన. మేము మీకు సహాయం చేస్తాము.
ట్రస్ట్ మద్దతుతో, తారిఖ్ ఒక పడవను నిర్మించారు, దానికి అత్యవసర సౌకర్యాలతో అమర్చారు మరియు సైరన్‌ను అతికించారు.
నా వాటర్ అంబులెన్స్! ఇందులో బెడ్, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, సిలిండర్లు, మాస్కులు, శానిటైజర్, పీపీఈ కిట్‌లు, స్ట్రెచర్, వీల్‌చైర్, లౌడ్‌స్పీకర్ మరియు ఎమర్జెన్సీ కిట్ ఉన్నాయి.
ఆయన మునిగిపోయే హౌస్‌బోట్‌లను కాపాడటానికి అగ్నిమాపక పరికరం మరియు సాధనాలను కూడా అమర్చారు.
తారిక్ తన ఫోన్ నంబర్‌ను సరస్సుపై ఉన్న వ్యక్తులకు అందించారు మరియు ఆ తర్వాత ప్రమాదాల మీద ప్రమాదాలను చేరుకోవడం మొదలుపెట్టారు.
భయపడద్దు. మీరు బాగానే ఉంటారు. మేము మిమ్మల్ని ఆసుపత్రికి తీసుకువెళుతున్నాము.
AMBULAN
ఆయన ఒడ్డు వద్ద ఆసుపత్రి అంబులెన్స్‌లు అతని కోసం వేచి ఉండేలా ఏర్పాటు చేసుకున్నాడు. అతని సేవలన్నీ ఉచితం మరియు ఎప్పటికీ ఉచితంగానే ఉంటాయి.
సరస్సుపై ఏదైనా ఎమర్జెన్సీకి తారిఖ్‌ను పిలుస్తారు. అతని పనిలో అతని 10 ఏళ్ల కుమార్తె జన్నత్ సహాయం చేస్తుంది,
జాగ్రత్తగా వినండి. ఎర్ర పడవ! దాల్ సరస్సు మా ఇల్లు. దయచేసి మీరు విసిరిన ఆ సీసాని తీయండి.
వారానికి రెండుసార్లు, తండ్రి కూతుర్లు సరస్సుపైకి వస్తారు మరియు చెత్తనంతా సేకరిస్తారు.
జూన్, 2021లో, ప్రధాన మంత్రి మోడీ మన్ కీ బాత్‌లో అతని గురించి ప్రస్తావించారు. తారిక్‌కి ఒక అభ్యర్థన ఉంది.
నాకు హెల్ప్‌లైన్ నంబర్ మరియు నా అంబులెన్స్‌లో రోగులకు అటెండ్ చేసే డాక్టర్ కావాలి.
ఇలాంటి పౌరుల కార్యక్రమాలకు ప్రభుత్వం మరియు ప్రజలు మద్దతు ఇవ్వాలి.

# సంజయ్ కచ్ఛప్


స్కూల్ లైబ్రరీకి కొత్త కథల సంపుటి వస్తోందని విన్నాను.
అదిరిపోయే విషయం! ఊర్లో ఉండే నా కజిన్ పింకీకి తన స్కూల్లో లైబ్రరీ కూడా లేదు.
గ్రామాల్లో లైబ్రరీలు ఉండవేమో.
ఈరోజు మన్ కీ బాత్ కథ జార్ఖండ్ లైబ్రరీ మ్యాన్ సంజయ్ కచ్ఛప్ అనే వ్యక్తి గురించి.
జార్ఖండ్‌లోని ఓ మారుమూల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి సంజయ్ కచ్ఛప్. ఒకరోజు సాయంత్రం -
ఇంకో 15 నిమిషాలు. నేను ఇంకా పుస్తకం చదవడం పూర్తి చేయలేదు.
లేదు. నేను అంత సేపు ఆగలేను. నీ దగ్గర అది ఇప్పటికే గంట నుంచి ఉంది!
హే, ఏం జరుగుతోంది?
హిస్టరీ పుస్తకం మా దగ్గర ఒకే ఒక కాపీ ఉంది. మేమిద్దరం గుప్త సామ్రాజ్యం చదువుతున్నాం. నాకు కూడా పుస్తకం కావాలి.
ఈ విద్యార్థులు చదవడానికి సరిపడా పుస్తకాలు కోరుకుంటున్నాను నేను. నేను ఏమి చేయాలో నాకు తెలుసు.
మరుసటి రోజు ఉదయం, సంజయ్ స్థానిక టీ దుకాణానికి వెళ్ళాడు.
హే, ఏం జరుగుతోంది? ఈ ఊరి పెద్దలను ఎక్కడ కలవాలి?
మాకు ఒక కమ్యూనిటీ సెంటర్ ఉంది, అక్కడ వాళ్ళు ప్రతిరోజూ ఉదయం గ్రామ విషయాలను చర్చించడానికి సమావేశమవుతారు.





* ఝార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్భూమ్ జిల్లాలోని ఒక గ్రామం




*ఇంటర్నెట్ సహాయంతో పెద్ద సంఖ్యలో వ్యక్తుల నుండి డబ్బును సేకరించడం.


# హరిశ్చంద్ర సింగ్




* భారతీయ గూస్బెర్రీ


^ షుగర్ సిరప్లో భద్రపరచబడిన గూస్బెర్రీ

**ఉత్తరప్రదేశ్లోని ఒక జిల్లా





*ఒక క్వింటాల్ అంటే 100 కిలోలు

# సచ్చిదానంద్ భారతి





* చెట్లను రక్షించే ప్రయత్నంలో గ్రామస్థులు వాటిని కౌగిలించుకున్న ఉద్యమం.

^ఉత్తరాఖండ్లోని చమోలి జిల్లాలో ఒక ఊరు.





*ఉత్తరాఖండ్లోని పౌరీ గర్వాల్ జిల్లాలో ఉన్న ఒక గ్రామం.
^ఉత్తరాఖండ్ మీదుగా 25 కి.మీ.ల దూరంలో ఉన్న పర్వత శ్రేణి.

** నీటి గుంటలు
^^ నీటి కదలికను ఆపే ఉద్యమం


ఆపై కొన్ని సంవత్సరాలు, వారి ప్రయత్నాలు భారీ విజయాన్ని సాధించాయి.
సుఖా రావుల* ఏడాది పొడవునా ప్రవహిస్తోంది!
అవును, ఇంతకుముందు ఇది వర్షాల సమయంలో ఉబ్బి నవంబర్ నాటికి ఎండిపోయేది.
నీటి గుంటల వల్ల ఇది జరుగుతోంది.
గ్రామస్థులు తమ గ్రామమైన గడ్ఖరక్ పేరు మీదుగా సుఖ రౌలాను గడ్గంగాగా మార్చారు.
జల్ తలైయాలతో పాటు, సచ్చిదానంద్ పర్వతాలలో ఎక్కువ వర్షపు నీటిని సంగ్రహించడానికి అలానే అడవులను సంరక్షించడానికి వందలాది చెరువులు మరియు కాలువలను కూడా నిర్మించారు.
మనం ఇప్పుడు ఏడాది పొడవునా వాగుల నీటిని తాగవచ్చు.
ఆయన కృషికి గాను సచ్చిదానంద్ భారతికి ఉత్తరాఖండ్ హరిత పురస్కారం 2011, మహాత్మా గాంధీ జాతీయ అవార్డు 2013, ఇందిరా గాంధీ పర్యావరణ పురస్కారం 2015 వంటి అనేక అవార్డులు లభించాయి.
జూన్ 2021లో, సచ్చిదానంద్ భారతిని మరియు ఆయన చేసిన కృషిని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి మోడీ గుర్తించారు.
ఈరోజు పౌరీ గర్వాల్ కొండల్లోని 150 గ్రామాల్లో 30 వేల నీటి గుంటలు ఉన్నాయి.
పర్యావరణానికి సేవ చేయడం ద్వారా, నేను నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చాననుకుంటున్నాను
సచ్చిదానంద్, గ్రామస్తులు కలిసి 50 లక్షలకు పైగా మొక్కలు నాటారు. అలాగే నీటి గుంటలు అడవి మంటలను నిరోధించాయి


* ఎండిపోయిన ప్రవాహం

# సికారి టిస్సో




*ఒడియాలో నన్ను క్షమించండి అని అర్థం,
^అస్సాంలోని అతిపెద్ద జిల్లాల్లో ఒకటి


**కర్బీ భాషలో శుభాకాంక్షలు



ఒక రోజు సాయంత్రం -
మా అమ్మమ్మ పాడే కొన్ని లాలిపాటలు నాకు తెలుసు. నువ్వు వాటిని కూడా వ్రాయాలనుకుంటున్నావా?
అద్భుతం! అన్ని సంస్కృతులలో లాలిపాటలకు ముఖ్యమైన స్థానం ఉంది. మీరు పాడినట్లయితే, నేను వాటిని రికార్డ్ చేయగలను.
ఆవిడ అంగీకరించింది మరియు సికారి లాలిపాటలను రికార్డ్ చేయడం ప్రారంభించారు.
కొంతకాలానికి -
మీరు కర్బీ సంస్కృతిపై వీడియోలు రూపొందిస్తున్నారని నేను విన్నాను. ఇక్కడ నా స్నేహితుడు కర్బీ జానపద పాటలు ఇంకా కథలలో నిపుణుడు. ఆయన ఏమైనా సహాయం చేయగలడా?
తప్పకుండా! పాటలు, కథలు పిల్లల్లో భాషపై ఆసక్తిని కలిగిస్తాయి.
సికారి ఆయన సంఘంతో పంచుకున్న కర్బీ పాటలు ఇంకా కథల యొక్క ఆకర్షణీయమైన సేకరణను సంకలనం చేసారు.
మరింత సమాచారం కోసం, సికారి అస్సాం మరియు మేఘాలయలో ప్రయాణించారు. తిరిగి వచ్చినప్పుడు -
ప్రజలు కర్బీ మాట్లాడే విధానం ప్రదేశాన్ని బట్టి మారుతుంది. వారు మన కర్బీ డిక్షనరీని అర్థం చేసుకుంటారా?
కర్బీ మరియు ఇంగ్లీషు రెండింటిలో అర్థాలతో మనం దానిని రెండు భాషల డిక్షనరీగా ఎందుకు తయారు చేయకూడదు?
నేను కర్బీ పదాల యొక్క విభిన్న వైవిధ్యాలను కూడా అందులో చేర్చుతాను.
సికారి మరియు గ్రామ పెద్ద డిక్షనరీ పని మొదలుపెట్టారు. కొన్ని నెలల తర్వాత -
గుడ్ ఈవెనింగ్, అంకుల్ సికారీ! మీరు ఏం చేస్తున్నారు?
ష్...ఏదో ముఖ్యమైన పనిలో ఉన్నట్టున్నారు. ఆడుకోవడానికి వెళ్దాం పదా.
లేదు, ఏం పర్లేదు. నేను కర్బీలో ప్రతి పదాన్ని వ్రాసి మన భాషను కాపాడుతున్నాను. మనం దానిని జాగ్రత్తగా చూసుకోకపోతే, అది కనుమరుగయిపోతుంది.





*కర్బీ భాషలో పిల్లలు

^అసోంలో గిరిజన భాషలను పరిరక్షించేందుకు కృషి చేస్తున్న వ్యక్తుల సమూహం


పీ. ఎమ్. మురుగేషన్
మా పాఠశాల మా కోసం ఏర్పాటు చేసిన అత్యుత్తమ ప్రత్యేక తరగతి ఇది.
వెస్ట్ అవుట్ అఫ్ వేస్ట్' వర్క్‌షాప్; వ్యర్థ పదార్థాల నుండి చాలా వస్తువులను కూడా తయారుచేయచ్చని నాకు తెలియదు.
నాయర్ సర్ క్లాసులోకి రాగానే -
సర్, నేను పెయింట్ వేసిన ఈ కొబ్బరి చిప్పను చూడండి.
ఇంకా ఈ పెన్ హోల్డర్ నేను పాత బ్యాంగిల్స్ నుండి తయారు చేసాను.
అందంగా ఉంది! విసిరేసిన అరటి నారతో, ఎన్నో రకాల ప్రొడక్టులను చేత్తో తయారు చేసిన మురుగేషన్ కథను మీకు చెప్తాను.
ఎనిమిదో తరగతి చదువుతున్నప్పుడు మదురైలోని మెలక్కల్ గ్రామానికి చెందిన పీ.ఎమ్. మురుగేశన్ తన కుటుంబంతో పొలంలో పని చేసేందుకు చదువు మానేశాడు.
ఆహ్......!
ఈ అబ్బాయికి బలమే లేదు..
వాళ్ళు నిరుపేదలు, కుటుంబ సభ్యులందరూ పొలంలో పని చేయాల్సి వచ్చేది.
మురుగేశన్‌కు పదునైన తెలివి ఇంకా మంచి పరిశీలన ఉంది. 2009లో, ఆయన 41 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు -
మేము అరటి మొక్కలోని ప్రతి భాగాన్ని ఉపయోగిస్తాము, లోపలి కాండం కూడా తింటాము, కానీ మేము బయటి కాండంను కాల్చేస్తాము. దాన్ని కూడా మనం ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నాం?
అది ఉపయోగపడేటట్టు అయితే, ఎవరో ఒకరు దాని గురించి ఆలోచించేవారు.
మురుగేశన్ ఒప్పుకోలేదు.
కాండం యొక్క తొడుగులో చాలా పొరలు ఉన్నాయి ... మనం వాటిని వేరు చేసి వాటిని తీసివేస్తే ... మ్మ్మ్మ్ ....


ఒక రోజు -
ఏం చేస్తున్నావ్ నువ్వు?
ఇది కొబ్బరి పీచు నుండి తాడును తయారు చేయడంలో సహాయపడే స్పిన్నింగ్ మెషిన్. నేను అరటి స్ట్రిప్స్ నుండి తాడును తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నాను.
అది ఫలించలేదు కానీ మురుగేషన్ ఇప్పుడు ఆవిష్కరణల బాటలోకి వెళ్ళాడు. ఎన్నో ప్రయత్నాలు ఇంకా తప్పులు చేసిన తర్వాత -
నేను సాధించాను! ఈ కొత్త మెషీన్‌తో మనం అరటి కాండం నుండి తాడును చేయచ్చు.
మురుగేశన్ కొబ్బరి యంత్రాన్ని అరటి మొక్కకు సరిపోయేలా మార్చారు!
సైకిల్ చక్రం ఇంకా పుల్లీలతో, మురుగేషన్ అరటి నారను తాడుగా తిప్పగలిగాడు.
అరటి నుండి తాడా! అది విరిగిపోతుంది. దాన్ని ఎవరు కొంటారు?
మనం వాటిని బలంగా చేయడానికి వాటిని కలిపి అల్లితే ఎలా ఉంటుంది.
భార్యాభర్తలు వాటిని అల్లడానికి ఇంకా బలమైన తాడును ఉత్పత్తి చేయడానికి కలిసి పనిచేశారు.
అంత చేసినా కూడా మార్కెట్‌లోని వెళ్లే తాళ్లలా బలంగా లేదు, కాబట్టి ఎవరూ కొనాలనుకోలేదు.
నేను ఇలా మధ్యలో వదిలెయ్యను. ప్రయత్నిద్దాం అలానే దీని నుండి ఏదైనా తయారు చేద్దాం.
బ్యాగులు, బుట్టలు, చాపలు.. తమ తాడుతో ఎన్నో వస్తువులు తయారు చేయవచ్చని ఆ దంపతులు గుర్తించారు.


కొంతకాలానికి, మురుగేషన్ ఎమ్.ఎస్ అనే కంపెనీని స్థాపించారు. తాడు ఉత్పత్తి కేంద్రం. అతని చిన్న ఇద్దరు వ్యక్తుల యూనిట్ పదికి పెరిగింది. కానీ, తాడును తయారు చేయడం చాలా సమయం తీసుకునే ప్రక్రియ.
మనమందరం రోజంతా పని చేస్తాము, కానీ ఏమీ ఉత్పత్తి చేయలేకపోతున్నాము. చేతితో యంత్రాన్ని ఆపరేట్ చేసే బదులు, దానికి మోటారును జతచేస్తే?
ప్రక్రియ చాలా వేగంగా మారింది మరియు మురుగేషన్ తన ఆలోచనకు పేటెంట్ పొందారు. 2016 లో, ఆయన ఒక కొత్త యంత్రాన్ని తయారు చేసారు, ఇది ఒకటికి బదులుగా ఆరు రోల్స్ తాడును తయారు చేస్తుంది.
ఇప్పుడు 25,000 మీటర్ల తాడును తయారు చేస్తున్నాం! ఇంతకు ముందు మేము 2,500 మాత్రమే చేయగలిగేవాళ్ళం!
ఎంతో మంది మహిళలకు ఉద్యోగాలు ఇచ్చాం. అది నాకు చాలా సంతోషాన్నిస్తుంది.
త్వరలో, 350 మందికి పైగా మహిళలు ఈ ప్రక్రియలో పాల్గొంటారు.
మురుగేశన్ తాడును తయారు చేయగల ఆటోమేటిక్ మెషీన్‌ను కూడా రూపొందించారు. ఆయన త్వరలో ఉత్పత్తులను కూడా ఎగుమతి చేసారు.
నేను నా ఉత్పత్తులను ఏ ధరకు విక్రయించాలనుకుంటున్నాను అని క్లయింట్ నన్ను అడుగుతున్నారు! రైతును అతని ధర కోసం ఎవరూ అడగరు, ఇది అద్భుతంగా ఉంది
మురుగేషన్ ఉత్పత్తులు బయోడిగ్రేడబుల్ మరియు ప్లాస్టిక్‌కు ఆర్థిక ప్రత్యామ్నాయం. ఆయన తన వ్యవసాయ-ఆవిష్కరణకు అనేక జాతీయ మరియు రాష్ట్ర అవార్డులను గెలుచుకున్నారు. ఆయన ఇప్పుడు ఈ ప్రక్రియలో ప్రజలకు శిక్షణ ఇస్తారు మరియు ప్రభుత్వం కోసం తన యంత్రాలను కూడా తయారు చేస్తున్నారు.
2021లో, ప్రధాన మంత్రి మోదీ కూడా మన్ కీ బాత్‌లో వ్యర్థాలను సంపదగా మార్చారని మరియు రైతులకు అదనపు ఆదాయానికి మార్గం సుగమం చేశారని ప్రశంసించారు.



मन की बात 100
MANN KI BAAT 100

# మాస్ కీ బాత్

## వాల్.3

మన్ కీ బాత్ యొక్క మూడవ సంపుటి తమ చుట్టూ ఉన్న ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తమ వంతు కృషి చేస్తున్న వివిధ వర్గాల పౌరులపై దృష్టి సారించింది.

కోవిడ్ -19 సమయంలో శ్రీనగర్ సరస్సులపై నివసించే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నప్పుడు, తారిక్ అహ్మద్ పట్లూ వారిని ఒడ్డుకు ఆసుపత్రులకు తరలించడానికి పడవ అంబులెన్స్‌ను నిర్మించారు.

మోన్ షుగు అనేది 1,000 సంవత్సరాల పురాతనమైన కాగితాన్ని తయారు చేసే గిరిజన కళ మరియు అది అంతరించిపోతోంది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన మాలింగ్ గొంబు దాని పునరుద్ధరణకు నాయకత్వం వహించి డజన్ల కొద్దీ మందికి ఉపాధి కల్పించారు.

సముద్ర మట్టానికి 14,000 అడుగుల ఎత్తులో పెరిగే పుచ్చకాయల గురించి విన్నారా? లడఖ్‌కు చెందిన ఒక వినూత్న రైతు ఉర్‌గైన్ ఫంట్‌సోగ్, వాటితో పాటు ఇంకెన్నో చేసారు.

ఈ అసాధారణమైన పనులు చేసిన సాధారణ వ్యక్తుల కథలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి యొక్క ప్రముఖ రేడియో కార్యక్రమం నుండి తీసుకోబడినవి.



₹90

www.amarchitrakatha.com
ISBN 978-81-19242-90-0
9 788119 242900